సంపుటి : 01
సంచిక : 158

# ఎలగందల్ టైమ్స్

www.elagandaltimes.com

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | బుధవారం 04 అక్టోబర్ 2023 | ఎడిటర్: వొంటెల కృష్ణ | పేజీలు 8

ప్రారంభానికి సిద్ధమైన అధునాతన

## యాంత్రీకృత ధోబీ



2 లో..





- రాష్ట్రంలోనే సిరిసిల్ల ఆదర్శంగా నిలవాలి
- ఇండ్లు రానివాళ్ళ అధైర్య పడొద్దు
- ముఖ్యమంత్రి కాళ్లు మొక్కైన అందరికీ ఇస్తా

# గుడిసెలే లేని సిరిసిల్లా కావాలి

**ఎలగందల్ టైమ్స్ సిరిసిల్ల:** ఒక్క గుడిసె కూడా లేని నియోజకవర్గంగా సిరిసిల్ల రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇండ్లు రానివారు అదిర్యపడవద్దని అవసరమైతే ముఖ్యమంత్రి కేసీఆర్ కాళ్లు మొక్కి అయినా ఇండ్లు తీసుకువచ్చి అందరికీ పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం సిరిసిల్లలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి మెహమూద్ అలీతో కలిసి పర్యటించారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన భహిరంగ సభలో 561 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పథకం కింద 14 కోట్ల 61 లక్షల 86 వేల ఆర్థిక సహాయాన్ని లాంఛనంగా ప్రొసీడింగ్స్, జంబో చెక్కులు, పెద్దూరు, రగుడులో నిర్మించిన 577 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు, మండపల్లిలో 747 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 75 గజాల స్థల పట్టాతో పాటు గృహలక్ష్మి కింద ఇండ్లను మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రూపాయి లంచం లేకుండా పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు లబ్దిదారులకు ఇచ్చామని, మా పాత్ర లేకుండా అన్ని స్వయంగా లబ్ది దారులకు చేరుతున్నాయని, ఎమ్మెల్యేలతో రోజు పంచాయితీ అవుతుందన్నారు. నేరుగా ప్రజలకు ప్రభుత్వం నుండి మేలు జరగాలనేది సీఎం కోరికన్నారు. 2

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన

# మంత్రి గంగుల కమలాకర్

**ఎలగందల్ టైమ్స్ , కరీంనగర్ :** ఈరోజు మంత్రివర్యులు గంగుల కమలాకర్ మేయర్ సునీల్ రావుతో కలిసి మూడో డివిజన్ కిసాన్ నగర్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ గారి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నగర టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుచల్ల స్వరూప హరి శంకర్, కార్పోరేటర్లు ఎడ్ల సరిత , నక్క కృష్ణరాజేందర్ రావు, గుగ్గిళ్ల జయశ్రీ, పిట్టల శ్రీనివాస్ నాంపల్లి శ్రీనివాస్ , సుడా డైరెక్టర్ కామారపు శ్యామ్, ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కమిటీ సభ్యులు మేడి మహేష్,గౌర్రె రాజయ్య, విగ్రహ కమిటీ సభ్యులు, వడ్లూరి లక్ష్మణ్, మేక లక్ష్మణ్, వినయ్,కనకయ్య, త్నాకర్, అశోక్గం, గాధర హనుమంతులతో పాటు పెద్ద ఎత్తున, మహిళలు యువకులు దళిత సంఘాల నాయకులు పాల్గొనగా ఈ సభను ఉద్దేశించి మంత్రివర్యులు గంగుల కమలాకర్ గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారని, వారి అడుగుజాడల్లోనే మనమంతా నడవడం వల్ల



ఈరోజు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి లోకి వస్తున్నాయని తెలిపారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని అసమాన శక్తి అని కొనియాడారు.. యాదగిరి సునీల్ రావు గారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని కిసాన్ నగర్ ప్రజల కొరకు ఎలాంటి అభివృద్ధి పనుకైనా వెనుకంజ వేసేది లేదని తెలిపారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపులో అర్హులు ఎవరు,?

**అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టా....**
**చొప్పదండి నియోజకవర్గంలో జర్నలిస్టు రాజకీయం**



**చొప్పదండి, 3 అక్టోబర్2023. ఎలగందల్ టైమ్స్:** దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడడం అనే సామెత చొప్పదండి నియోజకవర్గం లోని జర్నలిస్టులో కలవరం కలిగిస్తుంది.. దేశంలో నాలుగో స్తంభముగా గుర్తింపు పొందిన జర్నలిస్టు అనే పదానికి రాను రాను కొద్దిమంది జర్నలిస్టుల రాజకీయ రొంపులో కంపుకొట్టడం జరుగుతుందనడంలో అతిశయోక్తి లేదు. అసలు జర్నలిస్టు అనే పదం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్యవర్తిత్తంగా 3

# గుడిసెలే లేని సిరిసిల్ల కావాలి

గుడిసెలు లేని సిరిసిల్ల తయారుకావలని, గృహ లక్ష్మీ పథకం ద్వారా నియోజక వర్గంలో మొత్తం గుడిసెలు 1747 మందికి అర్హులైన వారిని ఎంపిక చేశామన్నారు. తనకు దేశంలో, ప్రపంచంలో గౌరవం ఉందంటే అది సిరిసిల్ల ప్రజలు ప్రసాదించినదేనని దానిని ఏనాడు మర్చిపోనన్నారు. ప్రతిఒక్క లబ్దిదారులకు గృహలక్ష్మి ఇస్తామని, 2100 ఇండ్లు ఇప్పటికే కట్టుకున్నామని, మిగిలిన వారికి ఇల్లు కట్టిస్తానని అందులో అనుమానం వద్దు, ఎవరి చుట్టూ తిరగవద్దన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన పేరు చెప్పమన్నారు. తాము ఖర్చు చేసేది ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చిన డబ్బులు మాత్రమేనని, కాని వాటిని పద్దతి ప్రకారం ఖర్చు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. సిరిసిల్ల లో 90 శాతం ఇండ్ల పంపిణీ అయిపోయిందని, పారదర్శకంగా పనిచేసిన కలెక్టర్, అధికారులను అభినందించారు. మల్కపేట రిజర్వాయర్ ఇప్పడికే పూర్తి అయిందని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారం రోజుల్లో ప్రారంభం కానుందన్నారు. ఎట్లున్న సిరిసిల్ల, వేములవాడ ఎట్లయ్యాయని, ఇంట్లో కూర్చొని ఆలోచన చేయాలని కోరారు.వచ్చేఎన్నికల్లో అగం కావద్దని, మీ మనస్సు కు నచ్చినట్టు అభివృద్ధి చేసిన వారికి ఓటు వేస్తారని ఆశిస్తున్నానన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ,రామతీర్థపు మాధవి, రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, వేములవాడ టీఆర్ఎస్ అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావు,కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన అధునాతన

## యాంత్రీకృత ధోభీ ఘాట్

- 34 వ డివిజన్ గోదాంగడ్డలో రేపు మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం.
- నగరపాలక సంస్థ 2 కోట్ల నిధుల ద్వారా అత్యాధునిక హంగులతో మాడ్రన్ ధోభీ ఘాట్ నిర్మాణం.
- రజకుల కుల వృత్తిని ప్రోత్సహించేందుకే నగరంలో మొట్ట మొదటి యాంత్రీకృత ధోభీ ఘాట్ ఏర్పాటు: మేయర్ యాదగిరి సునీల్ రావు.
- మరో ధోభీ ఘాట్ నిర్మాణం కు ప్రత్యేక చర్యలు.



**ఎలగందల్ టైమ్స్ , కరీంనగర్ :**రజకుల కుల వృత్తిని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధునాతన యాంత్రీకృత ధోభీ ఘాట్ నిర్మాణంకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో 34 వ డివిజన్ గోదాంగడ్డ ప్రాంతంలో 2 కోట్ల రూపాయల నిధులతో రాష్ట్రంలోనే 3 వ అధునాతన యాంత్రీకృత ధోభీ ఘాట్ నిర్మాణం చేశామని మంగళవారం మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. అత్యధునిక టెక్నాలజీ కలిగిన యంత్రాలు, సకల సౌకర్యాలతో ధోభీ ఘాట్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్దం చేశామన్నారు. రేపు గౌరవ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ చేతుల మీదుగా లాంచనంగా ప్రారంభోత్సవం చేసి... రజక సంఘాలకు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. రజకులకు అన్ని సౌకర్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనకు అనుగుణంగా మాడ్రన్ ధోభీ ఘాట్ నిర్మాణం చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 142 అర్బన్ లోకల్ బాడీస్ పరిదిలో 142 మాడ్రన్ ధోభీ ఘాట్ లను నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీస్కుందన్నారు. రాష్ట్రం లోనే కరీంనగర్ నగరపాలక సంస్థ లో 3 మాడ్రన్ ధోభీ ఘాట్ ను నిర్మాణం చేశామని తెలిపారు. ఈ దోభీ ఘాట్ లో నూతన టెక్నాలజీ కలిగిన వాషింగ్ యత్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణం చేసిన ధోభీ ఘాట్ లో ఒకే సారి 60 మంది రజకులు తమ కల వృత్తి పనులు చేస్కునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించామని తెలిపారు. నూతన టెక్నాలజీ తో కూడిన దుస్తువుల వాషింగ్ మరియు డ్రై చేసే యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మాడ్రన్ ధోభీ ఘాట్ నిర్మాణం పై రజకు సంఘాల నాయకులు ఆనంధం వ్యక్తం చేస్తూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. నగరంలో రజకుల డిమాండ్ మేరకు మరో ధోభీ ఘాట్ ను కూడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు.

## మంత్రి గంగుల పర్యటన



**ఎలగందల్ టైమ్స్ , కరీంనగర్ :** కరీంనగర్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు 31,22 వ డివిజన్ లో పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీకి చెందిన 133.84 కోట్ల రూపాయల నిధులకు సంబంధించిన అభివృద్ధి పనుల్లో బాగంగా మొదటగా 31వ డివిజన్ రాఘవేంధ్ర నగర్ లో కార్పొరేటర్ లెక్కల స్వప్న వేణుతో కలిసి డివిజన్ లోని పెండింగ్ సీసీ రోడ్లు, ఎస్ డబ్లుజీ డ్రైనేజీల అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. అనంతరం 22 వ డివిజన్ లో పర్యటించారు. శుభాష్ నగర్ తేజ స్కూల్ సమీపంలో పలు అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. సుభాస్ నగర్ ప్రాంతంలో మినీ హైమాస్ లైట్లను ప్రారంభించి... అనంతరం ప్రజల ఆరోగ్యం కోసం 10 లక్షలతో నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్మును ప్రారంభం చేసి. జిమ్ము పరికరాలను పరిశీలించారు. స్తానిక డివిజన్ ప్రజలతో కలిసి మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు వ్యాయామం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

కురుమల సేణార్తి

## శంఖారావసభ



**ఎలగందల్ టైమ్స్ సిరిసిల్ల:** చొప్పదండి నియోజకవర్గం ఏర్పాట్లకై కురుమ కులాస్తులందరూ గంగాధర మండల కేంద్రంలో సమావేశమై చర్చించు కుని పడహక్ కమిటీ చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల కురుమ కులస్తులు సమావేశమై సభ్యులను ఎన్నుకోబడినారు ఈ యొక్క హడాక్ కమిటీ కన్వీనర్ గా శ్రీ ఒగ్గు కోట్ల మల్లేశం కురుమ గారిని ఎన్నుకోవడం జరిగింది మండలాల వారీగా ప్రతి మండలం నుంచి ఈ అడక్ కమిటీలో ముగ్గురు సభ్యులను తీసుకొని ముందస్తు జరగబోయే కురుమ సెనాప్ శంఖారావం సభను విజయవంతం చేయుటకు వీరు ఎల్లవేళలా కురుమ కులాస్తులను ఉత్సాహ పరుస్తూ సభను విజయవంతం చేయడానికి నిర్ణయించడం అయినది ఈ సభను విజయవంతం విజయవంతం చేయుట కొరకు ప్రతి కురుమ కులాస్తులందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరినారు

సుమ హాస్పిటల్
సివిల్ హాస్పిటల్ ప్రక్కన,
కరీంనగర్



అతిగా ఆందోళన
పడుతున్నారా !!

ఆంక్సియటీ నుండి ఆనందం కోసం
( Anxiety to Serenity )
సంప్రదించండి



Dr. L. వర్షి
MBBS, MD (PSY) (OSM)
ప్రముఖ నరాల &
మానసిక వైద్యనిపుణులు

+91 9912424343

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపులో అర్హులు ఎవరు,?

మొదటి పేజీ తరువాయి..

వ్యవహరిస్తున్న తరణం. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో రామడుగు గంగాధర చొప్పదండి మల్యాల కొడిమ్యాల్ బోయినపల్లి ఆరు మండలాలు ఉండగా ఆయా మండలాలలో జర్నలిస్టుగా పనిచేస్తున్నటువంటి కొద్ది మంది వ్యక్తులు గతంలో ఇళ్ల పట్టాలు పొందడం జరిగింది. అది అలా ఉంటే ప్రస్తుత తరుణంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జర్నలిస్టుల పాత్ర రాష్ట్ర సాధనలో ఒక భాగమై నిలువగా దాదాపు నిరుపేద కుటుంబాలకు చెందిన గ్రామీణ ప్రాంత జర్నలిస్టులు తన వృత్తికి న్యాయం చేయడంలో ప్రాణాలకు సైతం వెనకాడని ధైర్య సాహసాలు చేస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న మాట నిజం. కానీ చొప్పదండి నియోజకవర్గం లోని జర్నలిస్టుల రాజకీయం పైకి ఎక్కే వాడిని కిందికి లాగడం అనే ధోరణిలో నియోజకవర్గ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సానుకూలంగా వ్యవహరించి ప్రతి జర్నలిస్టుకు తన వంతు న్యాయం చేస్తానని మాట ఇచ్చి ఆయా మండల పరిధిలోని జర్నలిస్టు అందరికీ ఇండ్ల స్థలాలను సూచించి కొబ్బరికాయ కొట్టడం జరిగిన మాట నిజం. కానీ ఇక్కడ నియోజకవర్గంలోని కొద్ది శాతం మంది జర్నలిస్టులు తమ ఆధిపత్యం ప్రదర్శించేందుకై సాదాసీదా వ్యక్తులను పక్కకు తోసి వేయడం వారిదైన శైలిలో ముందడుగు వేయడంలో కొద్దిమంది జర్నలిస్టులు కలత చెందడం తో పాటు కలవర పడుతున్నారు. స్వయంగా ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ దృష్టికి తీసుకువెళ్లి కొద్దిమంది జర్నలిస్టులు తమ బాధ వెల్లబోసుకోగా అందరికీ న్యాయం చేయడం పై ఒక వివరణ ఇవ్వడం కూడా జరిగింది. కానీ ఇక్కడ తన మాటను కూడా సైతం పక్కన పెట్టి జాబితా తయారు విషయంలో పారదర్శకంగా లేకుండా పక్షపాతంగా వ్యవహరిస్తూ ఉండడంపై కొద్దిమంది కలత చెందుతున్నారు. అసలు నిజమైన జర్నలిస్టు ఎవరు? అక్రిడేషన్ ఉన్న వారికే ఇండ్ల పట్టాలు ఇస్తారా.... అక్రిడిటేషన్ ఇండ్ల స్థలాలకు సంబంధం ఉందా రాష్ట్రంలో అక్రిడిటేషన్ తో ఎక్కడైనా ఇండ్ల స్థలాలు కేటాయించిన సందర్భాలు ఉన్నాయా. ఇండ్ల స్థలాల పట్టాలు పొందాలంటే జర్నలిస్టులకు అక్కిరిడిటేషన్ తప్పనిసరి అని ఏదైనా జీవో వెలుబడిందా అనే సందేహాలు వెలబడుతున్నాయి. అసలు అక్రిడిటేషన్ దేనిని సూచిస్తుంది.. అక్రిడిటేషన్ ఉన్న వారికే ఇండ్ల స్థలాలు కేటాయిస్తే చొప్పదండి నియోజకవర్గం లోని కొంతమంది జర్నలిస్టులు గత 20 సంవత్సరాల నుండి తన వృత్తికి న్యాయం చేస్తూ రేయి అనక పగలనక కష్టపడ్డా సందర్భాలున్న వ్యక్తులు చాలామంది. గత 20 సంవత్సరాల నుండి ఆయా పత్రికల్లో ఆయా టీవీ ఛానల్లో పని చేస్తూ కొనసాగుతున్న తరుణంలో దురదృష్టవశాత్తు ఈ సంవత్సరంలో అక్రిడేషన్ పొందడంలో ఆటంకాలు కలగడంతో వారు పొందలేకపోయారు. అయితే నిన్నగాక మొన్న వచ్చినటువంటి కొద్దిమంది జర్నలిస్టులు అక్రిడేషన్ను సైతం కొనుగోలు చేసుకుని జర్నలిస్టులుగా తెరపైకి వచ్చి గత 20 సంవత్సరాల నుండి పనిచేసిన వ్యక్తులను మీకు అక్రిడేషన్ లేదంటూ చులకనగా చూడడం మీకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదంటూ తమకు తామే గొప్ప అనుకుని జాబితాలను తయారు చేసుకొని ఇతరులను నానా ఇబ్బందులకు గురి చేయడం చొప్పదండి నియోజకవర్గం లోని జర్నలిస్టులు కొద్దిమంది గోడు వెళ్ళబోసుకుంటున్నారు. నిజంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అక్కిరిడిటేషన్ కార్డు ఉన్నవారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలనుకున్నప్పుడు ప్రస్తుతం వారు పొందిన అఖిరిటేషన్ కార్డు ఏ పత్రికలో ఉన్నది ఏ టీవీ ఛానల్ లో ఉన్నది పరిశీలించి ప్రస్తుతం తను పనిచేస్తున్నాడా ఆయా సంస్థల లేదా అనేది పరిగణలోకి తీసుకొని వారిని అర్హులను అనార్హులను గుర్తిస్తే బాగుంటుందని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ను కోరుచున్నారు. మొదట ఒక సంస్థలో పనిచేసే అక్రిడిటేషన్ పొందిన పిదప తను ఆ సంస్థను వదిలి వెళ్లి మరో సంస్థల పని చేస్తూ అదే మొదటి సంస్థలోని అక్రిడేషన్ చూపిస్తూ పెత్తనం చెలాయించడం ఎంతవరకు సమంజసం. అలాంటప్పుడు వారికి కూడా అక్రిడిటేషన్ లేని కింద పరిగణలోకి తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్ ను కోరుచున్నారు. ఈ అక్రిడేషన్ కొనుగోలు విషయంలో సయానా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డి పి ఆర్ ఓ లో ఒక ఉద్యోగులు సస్పెన్షన్కు గురైన సందర్భాలు కూడా ఈ మధ్యనే వెలుగులోకి వచ్చాయి.. ఇలాంటి వ్యక్తులు అక్రిడేషన్ను చూపిస్తూ పెత్తనం చెలాయిస్తూ ఎన్నో ఏళ్ల నుండి తన వృత్తిని నమ్ముకున్న వ్యక్తులను ఈరోజు తన జేబులో నుండి ఇచ్చినట్టుగా వ్యవహరిస్తూ కొద్దిమంది విలేకరులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వెలువస్తున్నాయి. ఏదేమైనప్పటికీని చొప్పదండి నియోజకవర్గం లోని ఆరం మండలాలలో ఉన్నటువంటి జర్నలిస్టుల బాధ వర్ణనానితం. ఈ విషయంలో స్వయంగా సుంకే రవిశంకర్ ఎమ్మెల్యే కలసికట్టుగా పని చేసుకోండి రేపు గెలిచేది ఎవరో ఓడేది ఎవరో నా హయంలో మాత్రం అందరికీ సమన్యాయం చేస్తానని వరమిచ్చిన కొద్దిమంది జర్నలిస్టుల వల్ల మరికొద్ది మంది జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఎవరైతే పెత్తనం చెలాయిస్తున్నారో ఆ జర్నలిస్టులు 6 మండలాల్లో కెల్లా విలువైన మండల భూముల్లో తమ జాబితాను చేర్చుకోవడం మిగతా వారిని పక్కన పెట్టడం జరుగుతుంది. నిజంగా సుంకే రవిశంకర్ ఎమ్మెల్యే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనుకున్నప్పుడు అది దినపత్రికలు అయినా టీవీ ఛానల్ లో అయినా వారి మండల పరిధిలోనే ఇళ్ల స్థలాలు పొందాలనే నిబంధన పెడితే బాగుంటుంది. నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్నామంటూ కొద్ది మంది జర్నలిస్టులు అనుకూలమైన స్థలాన్ని ఎన్నుకుంటూ అదే నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్నటువంటి వ్యక్తులకు వారి స్థానంలోనే కేటాయించకపోవడంపై నిరాశ చెందుతున్నారు. ఈ విషయాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ క్షుణ్ణంగా పరిశీలించి వారి మండల పరిధిలోనే ఇళ్ల స్థలాలను కేటాయిస్తే అందరికీ సమన్యాయం జరుగుతుందని కోరుకుంటున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై గంలోని జర్నలిస్టులందరికీ సమన్యాయం చేయాలని లేదంటే కోర్టు మెట్లు ఎక్కడానికైనా సిద్ధపడుతున్నట్లు కొద్దిమంది నిరాశల జర్నలిస్టులు చెప్పకనే చెబుతున్నారు.....

# మిస్టర్ అజయ్ రావు.... మోదీ చెప్పింది తప్పని నిరూపించగలవా?

- **భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద తడిబట్టలతో మీ అయ్య ప్రమాణం చేసే దమ్ముందా?**
- **మీరే పిచ్చికుక్కలు.... మిమ్ముల్ని చూసి కుక్కలకే కొత్త వైరస్ సోకే ప్రమాదముంది**
- **ఖబడ్దార్ ట్విట్టర్ టిల్లు...ప్రధానిని పట్టుకుని నీచంగా మాట్లాడతారా?**
- **సీఎం పదవి కోసం కేసీఆర్ నే గోసలు పెడుతున్న నీచుడివి నీవు**



**ఎలగందల్ టైమ్స్ , నిజాంబాద్:**"మిస్టర్ అజయ్ రావు అలియాస్ ట్విట్టర్ టిల్లు... మోదీ గారు వాస్తవాలు చెబితే అంత ఉలుకెందుకు? ప్రధాని స్థాయిని మరిచి నీచంగా మాట్లాడతవా? నేను సవాల్ చేస్తున్నా... మోదీ గారు చెప్పింది తప్పని నిరూపిస్తవా? నీకు చేతనైతే.. మీ అయ్య నిజమైన, నిఖార్సైన హిందువని భావిస్తే... పాతబస్తీ భాగ్యలక్ష్మీ ఆలయం వద్దకు తడిబట్టలతో వచ్చి ప్రమాణం చేసే దమ్ముందా?" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మంత్రి కేటీఆర్ కు సవాల్ విసిరారు. ఏ పిచ్చి కుక్క కరిచిందని కేసీఆర్ 2009 ఎన్నికల ఫలితాలు కూడా వెలువడకముందే ఎన్డీఏతో జతకట్టేందుకు సిద్ధమయ్యారో ట్విట్టర్ టిల్లు చెప్పాలని ఎద్దేవా చేశారు. ప్రధానిపై అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలే మిమ్ముల్ని పిచ్చికుక్కల్లా తరిమి కొడతారని హెచ్చరించారు. నిజామాబాద్ సభ ముగిసిన అనంతరం కరీంనగర్ వెళుతున్న బండి సంజయ్ మార్గమధ్యలో జగిత్యాలలో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై నిప్పులు చెరిగారు. అందులోని ముఖ్యాంశాలు...

ఇందూరు, పాలమూరు బహిరంగ సభలను దిగ్విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు. ఈ రెండు పర్యటనల సందర్భంగా తెలంగాణ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతోపాటు పసుపు బోర్డు, గిరిజన యూనివర్శిటీని ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయ పూర్వక క్రుతజతలు..ఇంత మంచి పని చేస్తుంటే కల్వకుంట్ల కుటుంబానికి మైండ్ దొబ్బింది. కండ కావరమెక్కి మాట్లాడుతున్నరు. మంత్రులను ఎగదోసి మోదీని తిట్టిస్తున్నారు. అసలు మీ అయ్యను మోదీ ఏమన్నడు? పిచ్చి కుక్క అన్నడా? గొట్టంగాడు అన్నడా? మరెందుకు తిడుతున్నరు. మోదీగారు జరిగిన వాస్తవాలు చెప్పడం తప్పా?

ఎన్డీఏ 38 పార్టీల కూటమి. బీఆర్ఎస్ పార్టీది ఏ కూటమి. నిన్ను ఎవడూ నమ్మడు. మోసగాళ్ల పార్టీ మీది. దుబాయ్ చంద్రశేఖర్ రావు నుండి నేటి అజయ్ రావు వరకు అంతా మోసమే.

మంత్రి పదవి కోసం ఏకంగా నీ పేరునే మార్చిన చరిత్ర మీ అయ్యది. అసలు తెర వెనుక ఏం జరిగిందో ఒక్కసారి వెళ్లి మీ అయ్యను అడుగు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు, బీజేపీకి 5 వేల ఓట్లే తేడా. ఆ తరువాత మీ అయ్య పోయి ఏం చేసిండో అడుగు.

దుబ్బాక ఎన్నికల్లో, హుజూరాబాద్, జీహెచ్ఎంసీ, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున డబ్బులు పంచి ఏం పీకారు మీరు... మునుగోడులో వందల కోట్లు ఖర్చు చేసి ఏం పీకారు. మహా అంటే బోటా బోటీ మెజారిటీతో గెలిచారంతే...

మోదీగారు ఇప్పుడే ఎందుకు యటపెట్టారనుకుంటున్నావా? శిశుపాలుడి లెక్క మీరు నూరు తప్పులు చేశారు. మీ పాపాలు పండినయ్ కాబట్టే బయటపెట్టారు.మీ కుటుంబమే పెద్ద మోసకారి కుటుంబం. దోచుకోవడమే మీ పని. తెలంగాణ అంటే మీ నలుగురే. నెంబర్ వన్ చీటర్స్ కుటుంబం. మోదీగారిని చీటర్ అంటవా? మీ అయ్య నెంబర్ వన్ చీటర్. దొంగ దీక్ష చేసి రాత్రంతా మందుతాగి పండి మీడియా ఎదుట నటించిన మూరు?డు.

మీ అయ్య సీఎం అయ్యారంటే.. బీజేపీ పెట్టిన భిక్ష. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు పెడితే రాకుండా తాగి పడుకుని దొంగ సంతకాలు చేసిన చీటర్ మీ అయ్య. సూటు బూటు వేసుకుని ఏది పడితే అది మాట్లాడితే జనం నమ్ముతారనుకుంటున్నవా?

తెలంగాణ ఉద్యమ సమయంలో ట్విట్టర్ టిల్లు బతుకేందో తెలుసా? ముడతల షర్ట్, అరిగిపోయిన రబ్బర్ చెప్పులు వేసుకున్నోడు.. ఇయాళ వేల కోట్లు ఎట్లా సంపాదించినవ్? మీ అయ్య ఏమైనా పాస్ పోర్టుల దందా చేసి వేల కోట్లు సంపాదించాడా?

ఇప్పుడగుతున్నా... కర్నాటకలో మీ అయ్య వేల కోట్లు ఎట్లా పంచిండు? మోదీ చెప్పింది నిజమా? కాదా? వెళ్లి మీ అయ్యను అడుగు... ఈ మధ్య కేసీఆర్ కన్పించడం లేదు.. యాడికి పోయిండు? ఆయన మాట వినపడత లేదు. కనుచూపు మేరలో కన్పించడం లేదు. కొడుకు పెట్టే ఇబ్బందులు భరించలేకే బయటకు వెళ్లడం లేదు. ఫాంహౌజ్ కే పరిమితమైండు. ఆ బాధలు భరించలేకే జ్వరమొచ్చిందట. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. వాళ్ల లెక్క క్షుద్ర పూజలు చేసే రకం మేం కాదు..

మోదీ గారు వస్తే తట్టుకోలేకపోతున్నరు. ఒక మంత్రేమో టీవీలు తంతున్నడు. ఇంకోడు ఫ్లెక్సీలు చింపుతున్నడు. మరొకడు మోడీ.. బోడీ అంటూ వాగుతున్నరు.

నేను సవాల్ చేస్తున్నా.... మీ అయ్య మోదీ వద్దకు వెళ్లి ఎన్డీఏలో చేరతామని, జీహెచ్ఎంసీ మద్దతివ్వాలని అడిగిన మాట వాస్తవమా? కాదా? ... ట్విట్టర్ టిల్లును సీఎం చేయాలనుకుంటున్నా.. మద్దతివ్వాలని కోరారా? లేదా?... దమ్ముంటే మీ అయ్య తడిబట్టలతో పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేసే దమ్ముందా? నా సవాల్ ను స్వీకరించాలి.

గాంధీ స్పూర్తితో పనిచేసేది... నివాళులు అర్పించేది మేము.. మీ అయ్య నిన్న గాంధీ జయంతికి ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలే...

మా మద్దతు అవసరం లేకుంటే మోదీ వద్దకు పోయి ఎందుకు మద్దతు అడిగారో సమాధానం చెప్పాలే..

తెలంగాణలో అన్ని మసీదులకు నిధులిచ్చిన కేసీఆర్ ప్రభుత్వం హిందూ దేవాలయాలు శిథిలావస్థల్లో ఉన్నయ్. దూపదీప నైవేద్యాలకు పైసల్లేక అల్లాడుతున్నయ్. మరి ఆలయాలకు ఎందుకు నిధులిస్తలేవ్? దేవాలయాల నిధులను ఎందుకు మళ్లిస్తున్నవ్? దేవాలయాలను రాజకీయ పునరావస కేంద్రాలుగా ఎందుకు మారుస్తున్నవ్. యాదగిరిగుట్ట ఆలయ నిధులను కామారెడ్డికి మళ్లిస్తవా? వేములవాడ, కొండగట్టు దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రసాద్ స్కీం కింద కేంద్రం నుండి నిధులు తీసుకొస్తానని ప్రతిపాదించిన 4 ఏళ్ల నుండి మొత్తుకుంటున్నా. నిధులు తీసుకొస్తే కేంద్రానికి పేరొస్తుందని భయంతో ఆ ప్రతిపాదనలే పంపని మూరు?డు.. వేములవాడకు 4 వందల కోట్లు, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం ఆలయాల అభివృద్ధికి వంద కోట్ల రూపాయల చొప్పున నిధులిస్తానని హామీ ఇచ్చి మాట తప్పిన మూరు?డు కేసీఆర్..

## పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల నిరసన...

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తమ సమస్యలు పరిష్కరించాలంటూ... కరీంనగర్ లో ఈ-పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్స్ ఆందోళనకు దిగారు. నగరంలోని కలెక్టరేట్ ఎదుట జిల్లా ఈ-పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఆ ధ్వర్యంలో దీక్ష చేపట్టారు. జిల్లాప్రాజెక్ట్ మేనేజర్లకు పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్స్ పేస్కేలు అమలు చేయాలని కోరారు. కమిషనర్ నుంచి వచ్చే రిపోర్ట్ లను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేస్తుంటామన్నారు. గ్రామస్థాయిలో 15రకాల ఆన్ లైన్ పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ-పంచాయితీ ఆపరేటర్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను కంప్యూటర్ లో పొందుపరుస్తున్నామని తెలిపారు. పనిని గుర్తించి... ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ-పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గన్నారు.

## రైతు సంఘం ధర్నా

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని... రైతు సంఘ ప్రతినిధి వర్ణ వెంకట్ రెడ్డి అన్నారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో రైతు చట్టాలకు వ్యతిరేకంగా చేసిన పోరాట దినోత్సవాన్ని బ్లాక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబమ్మ దహనం చేశారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి... కేంద్ర ప్రభుత్వం 700 మంది రైతులను పొట్టన బెట్టుకుందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రైతాంగ వ్యతిరేక విధానాలను అవలభిస్తోందని ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ ను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ విఫలమయ్యిందని చెప్పారు. ఆనాడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ప్రతినిధి వర్ణ వెంకట్ రెడ్డి, సఅజన్ కుమార్, రైతు సంఘ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గన్నారు.

## ఇందూరులో బండి హవా...

- దారి పొడవునా కార్యకర్తల నీరాజనం...
- సెల్ఫీల కోసం పోటాపోటీ...

**(నిజామాబాద్, ఎలగందల్ టైమ్స్)**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు నిజామాబాద్‌లో అపూర్వ స్పందన లభించింది. పసుపుబోర్డు ప్రకటన నేపథ్యంలో నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్రమోది బహిరంగసభలో పాల్గనేందుకు వచ్చిన బండి సంజయ్ తిరిగి వెడుతుండగా కార్యకర్తలు దారి పొడవునా నీరాజనం పలికారు. ఆయన వాహనం వెంట అడుగడుగునా చుట్టుముట్టి హిందూ టైగర్ బండి సంజయ్, జై బీజేపీ అంటూ కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ వీరాభిమానులు బండి సంజయ్‌తో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఈ సందర్భంగా రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసుల జోక్యం చేసుకొని క్లియర్ చేయాల్సి వచ్చింది. దారి పొడవునా కార్యకర్తలకు అభివాదం చేస్తూ బండి సంజయ్ ముందుకు సాగారు.

### MSF కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా

# చెంచల నవీన్ మాదిగ..



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:-** మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా చెంచల నవీన్ మాదిగ అదికార ప్రతినిధిగా అలవాల సాగర్ మాదిగ ప్రధాన కార్యదర్శి గా పంగ నిపూన్ రాజ్ మాదిగ సహాయ కార్యదర్శి కనుకుంట్ల చింటు మాదిగ ప్రచార కార్యదర్శిగా అజయ్ మాదిగ సంయుక్త కార్యదర్శి బెజ్జంకి అక్షయ్ మాదిగ కోశాధికారిగా చకినరపు అరవింద్ మాదిగ కార్యవర్గ సభ్యులు గా యసర్ల అవినాష్ రాజు రఘువర్మా తదితరులను నియమిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి ముక్కెర ముఖేష్ మాదిగ నియామక పత్రం అందజేశారు.. ఎన్నిక అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నవీన్ మాట్లాడుతూ వర్గీకరణ సాధనకై కరీంనగర్ జిల్లా కేంద్రంగా మా పోరాటాన్ని మరింత ఉదృతం చేసి.. అన్ని విద్యార్థీ సంఘాలకు ధీటుగా నిరంతరము విద్యారంగ సమస్యల మీద పోరాటం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది..

# 370 జీవోతో ఉద్యోగులకు అన్యాయం

- అంగట్లో సరుకుగా పీఎస్సీ..
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ ÷** గులాబీ నేతలు తమ పార్టీ పేరునే కాదు.. ఉద్యమ ఆకాంక్షలను విస్మరించారని సీనియర్ కాంగ్రెస్ నేత, శాసనమండలి స భ్యుడు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఏ ఆకాంక్షలు, లక్ష్యాల కోసం తెలంగాణ సాధించుకున్నామో వాటన్నింటినీ నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ కోసం కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆ కమిటీ నివేదిక వచ్చేంతవరకు ఐదు శాతం మధ్యంతర భఅతి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 2008లో 22%, 2013లో 27% మధ్యంతర భఅతి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఉద్యోగులు ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపుధోరణి అవలంబిస్తున్నదని విమర్శించారు. కనీసం 20 శాతం మధ్యంతర భఅతి ప్రకటిస్తారని ఉద్యోగ వర్గాలు ఆసక్తితో ఎదురుచూసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగ ఖాళీల భర్తీలు నిలిచిపోయాయని, అదనపు ఉద్యోగాల సఅష్టి లేకుండా పోయిందని చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో ఇదేవిధంగా తయారైందని తెలిపారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అంగట్లో అమ్మే సరుకుగా మారిపోయింది అన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ విషయంలోనూ, 370 జీవో అమలులోను ప్రభుత్వ నిష్క్రియా ప్రయత్నం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరిస్తామని, 370 జీవో పున్ణ పరిశీలిస్తామని తెలిపారు. ప్రస్తుత పిఆ ర్సి కమిటీ నివేదిక ఇచ్చేంతవరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీసం 20 శాతం మధ్యంతర భఅతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గన్నారు.

# కేటీఆర్‌కు షాక్...

- 48 గంటల్లోనే అసమ్మతి ఎఫెక్ట్..
- బీఅర్ఎస్‌కు సంధ్యారాణి గుడ్‌బై
- రామగుండంలో ఇండిపెండెంట్‌గా పోటీ

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సన్నిహిత అనుచరుని కోసం గోదావరిఖనిలో పర్యటించి 48 గంటలు గడవకముందే అసమ్మతి భగ్గుమన్నది. స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు వ్యతిరేకంగా ఉన్న నేతలను బుజ్జగించి దారిలోకి తీసుకురావాలనే ఆలోచనతో కేటీఆర్‌ను ఆహ్వానించిన అధికార పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. రామగుండం నియోజకవర్గంలో అసమ్మతి నేతల్లో ఒకరైన పాలకుర్తి జడ్‌పీటీసీ కందుల సంధ్యారాణి పార్టీకి రాజీనామా చేస్తూ మంగళవారం ప్రకటన చేశారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా ఉంటానంటూ తేల్చిచెప్పారు. మాజీ మేయర్ జాలి రాజమణి బీఆర్ఎస్‌కు ఇటీవలే రాజీనామా చేశారు. కాగా... ఈసారి రామగుండం నియోజకవర్గంలో రసవత్తరమైన పోరు సాగే అవ కాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి మక్కాన్‌సింగ్ దాదాపు ఖాయమే కాగా.. ఇండిపెండెంట్‌గా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ బరిలో ఉంటానని తేల్చారు. తాజాగా కందుల సంధ్యారాణి కూడా ఇండిపెండెంట్‌గానే ఇక్కడ నుంచి పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి కోరుకంటి చందర్‌కే మరోసారి అవకాశం ఇవ్వగా.. బీజేపీ నుంచి ఆ పార్టీకి ఎవరికి అవకాశం ఇస్తుందని ఆసక్తి నెలకొన్నది.

అవమానాలు భరించలేకే వీడా.. కందుల

రామగుండం నియోజకవర్గంలో కొంత మంది నాయకులు తన రాజకీయ ఎదుగుదలను చూడలేక పోతున్నారని పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆరోపించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంధ్యారాణి మాట్లాడుతూ...30 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని తెలిపారు. రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు అనేవి కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఆర్ఎఫ్‌సీఎల్, మెడికల్ కళాశాలలో ఉద్యోగ దందా జోరుగా నడుస్తుందని ఆరోపించారు. ఇక్కడ గెలిచిన కొంతమంది నాయకులు దోపిడీయే ధ్యేయంగా పని చేస్తున్నారని విమర్శించారు. రాజకీయం గా తనను అణగదొక్కడానికి కౌశిక్ హరి, మక్కాన్ సింగ్, కోరుకంటి చందర్ ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. 2018 ఎన్నికల్లో కోరుకంటి చందర్ తమ కాళ్లు పట్టుకొని బ్రతిమిలాడితే చందాలు వేసుకుని గెలిపించామని తెలిపారు. గతంలో మాజీ ఎమ్మెల్యే సోమవారం సత్యనారాయణ గెలుపులో కూడా తన కఅషి ఎంతో ఉందని అన్నారు. శాసనసభ్యునికి వ్యతిరేకమన్న కారణంగా తన చుట్టూ ఉన్న వాళ్ళ మీద కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. రాజకీయ అవకాశాలపై ప్రకటనలకు పరిమితం కాకుండా మహిళలకు అవకాశం కల్పించడం అ న్నదానిని ఆచరణలోకి తీసుకురావాలన్నారు. తనతోపాటు తన అభిమానులు, కార్యకర్తలు అందరూ కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తారని స్పష్టం చేశారు. రాజీనామా విషయాన్ని వివరిస్తూ మీడియా సమావేశంలో ఆమె కంటతడి పెట్టారు. ఈసారి ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు పంపిస్తున్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:-** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. రేకుర్తి లయన్స్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రొంపికుంట మరియు చుట్టు పక్కల గ్రామాలనుండి 75 మంది కంటి పరీక్షల కొరకు హాజరవగా అందులో కంటి శుక్లాల వల్ల కంటి చూపు లేని, కంటి సమస్యలు ఉన్న 42 మందిని గుర్తుంచి 39 మందిని ఉచిత శస్త్రచికిత్సల కొరకు బస్సు సౌకర్యం కల్పించి రేకుర్తి ఐ హాస్పిటల్ కి తరలించి రేపు ఆపరేషన్ చేపించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ కంటి చూపును ప్రసాదించాడానికి గత 100 సంవత్సరాలుగా కృషి చేస్తుందని తెలిపారు. రేకుర్తి హాస్పిటల్ ద్వారా ఇప్పటివరకు 1,75,000 ల ఉచిత శాస్త్రచికిత్సలు చేసినట్లు తెలిపారు. అధ్యక్షులు పాల్గొన్నారు.

## పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల నిరసన...

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తమ సమస్యలు పరిష్కరించాలంటూ... కరీంనగర్ లో ఈ-పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్స్ ఆందోళనకు దిగారు. నగరంలోని కలెక్టరేట్ ఎదుట జిల్లా ఈ-పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఆ ధ్వర్యంలో దీక్ష చేపట్టారు. జిల్లాప్రాజెక్ట్ మేనేజర్లకు పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్స్ పేస్కేలు అమలు చేయాలని కోరారు. కమిషనర్ నుంచి వచ్చే రిపోర్ట్ లను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేస్తుంటామన్నారు. గ్రామస్థాయిలో 15రకాల ఆన్ లైన్ పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ-పంచాయితీ ఆపరేటర్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను కంప్యూటర్ లో పొందుపరుస్తున్నామని తెలిపారు. పనిని గుర్తించి... ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ-పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గన్నారు.

## రైతు సంఘం ధర్నా

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని... రైతు సంఘ ప్రతినిధి వర్ణ వెంకట్ రెడ్డి అన్నారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో రైతు చట్టాలకు వ్యతిరేకంగా చేసిన పోరాట దినోత్సవాన్ని బ్లాక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబమ్మ దహనం చేశారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి... కేంద్ర ప్రభుత్వం 700 మంది రైతులను పొట్టన బెట్టుకుందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రైతాంగ వ్యతిరేక విధానాలను అవలభిస్తోందని ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ ను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ విఫలమయ్యిందని చెప్పారు. ఆనాడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ప్రతినిధి వర్ణ వెంకట్ రెడ్డి, సఅజన్ కుమార్, రైతు సంఘ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గన్నారు.

## ఇందూరులో బండి హవా...

- **దారి పొడవునా కార్యకర్తల నీరాజనం...**
- **సెల్ఫీల కోసం పోటాపోటీ...**

**(నిజామాబాద్, ఎలగందల్ టైమ్స్)**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు నిజామాబాద్‌లో అపూర్వ స్పందన లభించింది. పసుపుబోర్డు ప్రకటన నేపథ్యంలో నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్రమోది బహిరంగసభలో పాల్గనేందుకు వచ్చిన బండి సంజయ్ తిరిగి వెడుతుండగా కార్యకర్తలు దారి పొడవునా నీరాజనం పలికారు. ఆయన వాహనం వెంట అడుగడుగునా చుట్టుముట్టి హిందూ టైగర్ బండి సంజయ్, జై బీజేపీ అంటూ కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ వీరాభిమానులు బండి సంజయ్‌తో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఈ సందర్భంగా రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసుల జోక్యం చేసుకొని క్లియర్ చేయాల్సి వచ్చింది. దారి పొడవునా కార్యకర్తలకు అభివాదం చేస్తూ బండి సంజయ్ ముందుకు సాగారు.

MSF **కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా**

## చెంచల నవీన్ మాదిగ..



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:-** మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా చెంచల నవీన్ మాదిగ అదికార ప్రతినిధిగా అలవాల సాగర్ మాదిగ ప్రధాన కార్యదర్శి గా పంగ నిపూన్ రాజ్ మాదిగ సహాయ కార్యదర్శి కనుకుంట్ల చింటు మాదిగ ప్రచార కార్యదర్శిగా అజయ్ మాదిగ సంయుక్త కార్యదర్శి బెజ్జంకి అక్షయ్ మాదిగ కోశాధికారిగా చకినరపు అరవింద్ మాదిగ కార్యవర్గ సభ్యులు గా యసర్ల అవినాష్ రాజు రఘువర్మా తదితరులను నియమిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి ముక్కెర ముఖేష్ మాదిగ నియామక పత్రం అందజేశారు.. ఎన్నిక అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నవీన్ మాట్లాడుతూ వర్గీకరణ సాధనకై కరీంనగర్ జిల్లా కేంద్రంగా మా పోరాటాన్ని మరింత ఉధృతం చేసి.. అన్ని విద్యార్థీ సంఘాలకు ధీటుగా నిరంతరము విద్యారంగ సమస్యల మీద పోరాటం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది..

# 370 జీవోతో ఉద్యోగులకు అన్యాయం

- **అంగట్లో సరుకుగా పీఎస్‌సీ..**
- **ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ ÷** గులాబీ నేతలు తమ పార్టీ పేరునే కాదు.. ఉద్యమ ఆకాంక్షలను విస్మరించారని సీనియర్ కాంగ్రెస్ నేత, శాసనమండలి స భ్యుడు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఏ ఆకాంక్షలు, లక్ష్యాల కోసం తెలంగాణ సాధించుకున్నామో వాటన్నింటినీ నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ కోసం కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆ కమిటీ నివేదిక వచ్చేంతవరకు ఐదు శాతం మధ్యంతర భఅతి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 2008లో 22%, 2013లో 27% మధ్యంతర భఅతి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఉద్యోగులు ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపుధోరణి అవలంబిస్తున్నదని విమర్శించారు. కనీసం 20 శాతం మధ్యంతర భఅతి ప్రకటిస్తారని ఉద్యోగ వర్గాలు ఆసక్తితో ఎదురుచూసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగ ఖాళీల భర్తీలు నిలిచిపోయాయని, అదనపు ఉద్యోగాల సఅష్టి లేకుండా పోయిందని చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో ఇదేవిధంగా తయారైందని తెలిపారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అంగట్లో అమ్మే సరుకుగా మారిపోయింది అన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ విషయంలోనూ, 370 జీవో అమలులోను ప్రభుత్వ నిష్క్రియా ప్రయత్నం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరిస్తామని, 370 జీవో పుణ్ణ పరిశీలిస్తామని తెలిపారు. ప్రస్తుత పిఆ ర్సి కమిటీ నివేదిక ఇచ్చేంతవరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీసం 20 శాతం మధ్యంతర భఅతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గన్నారు.

# కేటీఆర్‌కు షాక్...

- **48 గంటల్లోనే అసమ్మతి ఎఫెక్ట్..**
- **బీఆర్ఎస్‌కు సంధ్యారాణి గుడ్‌బై**
- **రామగుండంలో ఇండిపెండెంట్‌గా పోటీ**

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సన్నిహిత అనుచరుని కోసం గోదావరిఖనిలో పర్యటించి 48 గంటలు గడవకముందే అసమ్మతి భగ్గుమన్నది. స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు వ్యతిరేకంగా ఉన్న నేతలను బుజ్జగించి దారిలోకి తీసుకురావాలనే ఆలోచనతో కేటీఆర్‌ను ఆహ్వానించిన అధికార పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. రామగుండం నియోజకవర్గంలో అసమ్మతి నేతల్లో ఒకరైన పాలకుర్తి జడ్‌పీటీసీ కందుల సంధ్యారాణి పార్టీకి రాజీనామా చేస్తూ మంగళవారం ప్రకటన చేశారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా ఉంటానంటూ తేల్చిచెప్పారు. మాజీ మేయర్ జాలి రాజమణి బీఆర్ఎస్‌కు ఇటీవలే రాజీనామా చేశారు. కాగా... ఈసారి రామగుండం నియోజకవర్గంలో రసవత్తరమైన పోరు సాగే అవ కాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి మక్కాన్‌సింగ్ దాదాపు ఖాయమే కాగా.. ఇండిపెండెంట్‌గా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ బరిలో ఉంటానని తేల్చారు. తాజాగా కందుల సంధ్యారాణి కూడా ఇండిపెండెంట్‌గానే ఇక్కడ నుంచి పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి కోరుకంటి చందర్‌కే మరోసారి అవకాశం ఇవ్వగా.. బీజేపీ నుంచి ఆ పార్టీకి ఎవరికి అవకాశం ఇస్తుందని ఆసక్తి నెలకొన్నది.

అవమానాలు భరించలేకే వీడా.. కందుల

రామగుండం నియోజకవర్గంలో కొంత మంది నాయకులు తన రాజకీయ ఎదుగుదలను చూడలేక పోతున్నారని పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆరోపించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంధ్యారాణి మాట్లాడుతూ...30 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని తెలిపారు. రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు అనేవి కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఆర్ఎఫ్‌సీఎల్, మెడికల్ కళాశాలలో ఉద్యోగ దందా జోరుగా నడుస్తుందని ఆరోపించారు. ఇక్కడ గెలిచిన కొంతమంది నాయకులు దోపిడీయే ధ్యేయంగా పని చేస్తున్నారని విమర్శించారు. రాజకీయం గా తనను అణగదొక్కడానికి కౌశిక్ హరి, మక్కాన్ సింగ్, కోరుకంటి చందర్ ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. 2018 ఎన్నికల్లో కోరుకంటి చందర్ తమ కాళ్లు పట్టుకొని బ్రతిమిలాడితే చందాలు వేసుకుని గెలిపించామని తెలిపారు. గతంలో మాజీ ఎమ్మెల్యే సోమవారం సత్యనారాయణ గెలుపులో కూడా తన కఅషి ఎంతో ఉందని అన్నారు. శాసనసభ్యునికి వ్యతిరేకమన్న కారణంగా తన చుట్టూ ఉన్న వాళ్ళ మీద కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. రాజకీయ అవకాశాలపై ప్రకటనలకు పరిమితం కాకుండా మహిళలకు అవకాశం కల్పించడం అ న్నదానిని ఆచరణలోకి తీసుకురావాలన్నారు. తనతోపాటు తన అభిమానులు, కార్యకర్తలు అందరూ కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తారని స్పష్టం చేశారు. రాజీనామా విషయాన్ని వివరిస్తూ మీడియా సమావేశంలో ఆమె కంటతడి పెట్టారు. ఈసారి ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు పంపిస్తున్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:-** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. రేకుర్తి లయన్స్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రొంపికుంట మరియు చుట్టు పక్కల గ్రామాలనుండి 75 మంది కంటి పరీక్షల కొరకు హాజరవగా అందులో కంటి శుక్లాల వల్ల కంటి చూపు లేని, కంటి సమస్యలు ఉన్న 42 మందిని గుర్తుంచి 39 మందిని ఉచిత శస్త్రచికిత్సల కొరకు బస్సు సౌకర్యం కల్పించి రేకుర్తి ఐ హాస్పిటల్ కి తరలించి రేపు ఆపరేషన్ చేపించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ కంటి చూపును ప్రసాదించాడానికి గత 100 సంవత్సరాలుగా కృషి చేస్తుందని తెలిపారు. రేకుర్తి హాస్పిటల్ ద్వారా ఇప్పటివరకు 1,75,000 ల ఉచిత శాస్త్రచికిత్సలు చేసినట్లు తెలిపారు. అధ్యక్షులు పాల్గొన్నారు.